RNI-TELTEL/2017/72695

9 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్ ఎడిటర్: ఎస్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :155 వెల:3 రూ/- www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటా

- ఎప్పుడూ మందు పోయలేదు.. పైసలు పంచలేదన్న కేటీఆర్
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ బంధు చెక్కుల పంపిణీ
- కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను చెప్పి విపక్షాలను నిలదీయాలని సూచన

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచడం అలవాటు లేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను అని మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ నిర్వహించిన బీసీ బంధు పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ తొమ్మిదేళ్లు సంక్షేమంలో స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చని మంత్రి కేటీఆర్ అన్నారు. పేదలను దృష్టిలో పెట్టుకొని కొన్ని కులవృత్తులను నమ్ముకున్న వారి కోసం పథకాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. అందరి కంటే ఆర్థికంగా అడుగున ఉన్న వారి కోసం దళితబంధు అమలు చేస్తున్నామని, అంతే కాకుండా 14 వృత్తులపై ఆధారపడిన వారి కోసం బీసీ బంధు అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. జిల్లాలో ఈ పథకం కింద 10 వేల దరఖాస్తులొచ్చాయి.. ఇవాళ తొలివిడతలో 600 మందికి ఇస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే నెలలో మరికొందరికి ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు.



దేశంలో ఎక్కడ లేని విధంగా 12లక్షల మందికి కల్యాణ లక్ష్మి కింద నిధులిచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని మంత్రి కేటీఆర్ అన్నారు. పథకాల కింద వచ్చే నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయని, సెప్టెంబర్ లో సిరిసిల్లలో మెడికల్ కళాశాలను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని వెల్లడించారు. మహబూబాద్ వెళ్ళినప్పుడు అక్కడి మెడికల్ కాలేజీ లో తెలుసుకుంటే 140 మంది వైద్యులు సేవలు అందిస్తున్నారని, రైతు బీమానే కాదు.. నేతన్న బీమా కూడా మొదలు పెట్టామన్నారు మంత్రి కేటీఆర్.

## ప్రత్యేక హోదా గురించి ఆలోచించండి..
## సినిమా ఇండస్ట్రీపై పడతారేంటి?



పేదల కడుపు నింపే పథకాలపై దృష్టి పెట్టాలన్న చిరంజీవి

రోడ్లు, ప్రాజెక్టులు, ఉద్యోగాల గురించి ఆలోచించాలని హితవు

అలా చేస్తే అందరూ మీకు తలవంచి నమస్కరిస్తారని వ్యాఖ్య

పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా సినీ ఇండస్ట్రీపై పడతారేంటని మండిపాటు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :రాజకీయాలపై మెగాస్టార్ చిరంజీవి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'మీ లాంటి వాళ్లు' అంటూ పరోక్షంగా ఏపీ ప్రభుత్వానికి చురకలంటించారు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంగా సినీ పరిశ్రమపై పడ్డారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల కడుపు నింపే పథకాలపై దృష్టి పెట్టాలని హితవుపలికారు. వాల్తేరు వీరయ్య 200 రోజుల వేడుకలో ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీకి మళ్లీ అధికారిక నివాసం కేటాయింపు



- గతంలో మోదీ అనే ఇంటిపేరుపై రాహుల్ వ్యాఖ్యలు
- జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు
- పార్లమెంటు సభ్యత్వంపై అనర్హత వేటు
- ఇటీవల సూరత్ కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే
- మళ్లీ పార్లమెంటులో అడుగుపెట్టిన రాహుల్

వివరాలు 2లో..

## 'ఇండియా' కూటమి నిన్నటి సెమీఫైనల్స్ లోనే ఓడిపోయింది



- ఇండియా పేరిట కూటమి కట్టిన విపక్షాలు
- విపక్షాలను మరోసారి టార్గెట్ చేసిన ప్రధాని మోదీ
- ఇండియా కూటమికి నిన్న రాజ్యసభలో సెమీఫైనల్స్ అని వెల్లడి
- సామాజిక న్యాయంపై మాట్లాడే అర్హత విపక్షాలకు లేదని విమర్శలు

వివరాలు 2లో..

## మహారాష్ట్రలో మళ్లీ పెరుగుతున్న కొత్త రకం కరోనా కేసులు

ఈజీ.5.1 రకం వైరస్ మొదటిసారిగా మే నెలలో గుర్తింపు

తాజాగా పెరుగుతున్న కేసుల సంఖ్య

గతంలో మాదిరిగా పెద్ద ప్రభావం లేదంటున్న వైద్యులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కరోనా పేరు పెద్దగా వినిపించక చాలా రోజులు గడిచిపోయింది. కరోనా వైరస్ ఇక పోయినట్టేనని ప్రజలు కూడా భావిస్తున్నారు. కానీ, ఉన్నట్టుండి మహారాష్ట్రలో కరోనా కేసులు పెరగడం మొదలైంది. కరోనా మొదటి, రెండు విడతల్లో దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలో కరోనా కేసులు, మరణాలు వెలుగు చూడడం గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు మరో విడత అదే రాష్ట్రంలో కేసులు పెరగడం మొదలైంది. ఒమిక్రాన్ ఈజీ.5.1 రకం వైరస్ కేసులు ఇప్పుడు మహారాష్ట్రలో నమోదవుతున్నాయి. దేశంలో ఈ తరహా వేరియంట్ ను గుర్తించడం ఇదే మొదటిసారి. ఈ వేరియంట్ ను మేలో గుర్తించినట్టు జీనోమ్ సీక్వెన్సింగ్ కోర్డినేటర్ డాక్టర్ రాజేష్ కార్యకర్తే తెలిపారు. బీజే మెడికల్ కళాశాలలో ఆయన సీనియర్ సైంటిస్ట్ గానూ పనిచేస్తున్నారు. మే నెలలో గుర్తించిన తర్వాత రెండు నెలలు గడిచిపోయిందని ఎక్స్ బీబీ.1.16, ఎక్స్

వివరాలు 2లో..

## మీ గళం కోసం దేశం ఎదురుచూస్తోంది



- రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ షర్మిల
- మోదీ ఇంటి పేరు కేసులో రాహుల్ కు సూరత్ కోర్టు జైలుశిక్ష
- సూరత్ కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే
- మళ్లీ పార్లమెంటులో అడుగుపెట్టిన రాహుల్ గాంధీ
- మీ అచంచల ధైర్యసాహసాలు కొనసాగించాలంటూ షర్మిల ఆకాంక్ష

వివరాలు 2లో..

## బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జాద వ్ బబ్లూ హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు తెలిపారు. ఇక్కడే చదువుతున్న తన సోదరుడితో మధ్యాహ్నం వరకు జాదవ్ బబ్లూ మాట్లాడాడని తోటి విద్యార్థులు తెలిపారు.

వివరాలు 2లో..

## నేను చంద్రబాబు శిష్యుడిని కాదు



- చంద్రబాబుకు సహచరుడిగా పని చేశానన్న రేవంత్
- డ్రగ్స్ కేసులో పిల్ వేసి కోర్టులో పోరాడామన్న టీపీసీసీ చీఫ్
- కేసీఆర్‌కు సంబంధం లేకుంటే కోర్టుకు వెళ్లి స్టే ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్న
- జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలిచి భోజనం పెట్టింది నిజం కాదా?

వివరాలు 2లో..

# పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది

కోనసీమ జిల్లా: ఈ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం వైయస్ జగన్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురజపులంక, కూనలంక గ్రామాల్లో వరద బాధితులను సీఎం వైయస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా గమనించాలని కోరారు. గతంలో పేపర్లో ఫొటోలు వస్తే చాలు అనుకునేవారు.. కానీ ఇప్పుడు ఇలా కాదు, వారం రోజులు జిల్లా కలెక్టర్లకు సమయం ఇచ్చాం. వరద బాధితులందరికీ సాయం అందించాలని ఆదేశించాం. నేనే స్వయంగా వచ్చి వరద బాధితులను కలుస్తా అని చెప్పా. రెండు రోజులుగా వరద బాధితులతో మాట్లాడుతున్నానని సీఎం పేర్కొన్నారు. పేదలకు సహాయం అందించే విషయంలో వెనుకడుగు వేయకండని కలెక్టర్లను ఆదేశించాను. తక్కువ డ్యామేజీ జరిగినా రూ.10 వేలు ఇవ్వాల్సిందేనని చెప్పాను. ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌తో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని సీఎం వైయస్ జగన్ చెప్పారు. పంట నష్టంపై వెంటనే అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పేరు, విస్తీర్ణం, పంట నష్టం వివరాలు ఆర్‌బీకేల్లో పొందుపరుస్తామన్నారు. ఎవరి పేరు అయినా మిస్ అయితే ఆర్‌బీకేల్లో ఫిర్యాదు చేయండని సూచించారు.

**రూ.150 కోట్లతో లంక గ్రామాల్లో రివెట్‌మెంట్ వాల్ నిర్మాణం**

లంక గ్రామాల్లో వరద ముప్పు నుంచి రక్షించేందుకు రూ.150 కోట్లతో రివెట్‌మెంట్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం వైయస్ జగన్ చెప్పారు. వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజినీర్లను సీఎం వైయస్ జగన్ ఆదేశించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య మార్పును గమనించండి. ఈ నాలుగేళ్లలో ఇటువంటి ఏ ఘటన జరిగినా కూడా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చి వారి చేతుల్లో డబ్బులు పెట్టాను. గతంలో లేని గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను గ్రామ స్థాయిలోకి తీసుకువచ్చాను. కలెక్టర్లకు, అధికారులకు సమయం ఇచ్చి ప్రతి గ్రామంలో యాక్టివేట్ చేశాను. నష్టపోయిన ఏ ఒక్కరూ కూడా మిగిలిపోకూడదు. నాకు సహాయం అందలేదన్న మాట రాకూడదు. నేనే వస్తాను. గ్రామాల్లో ఏ ఒక్కరూ కూడా మా కలెక్టర్ సరిగ్గా పని చేయకూడదన్న మాట వినపడకూడదని చెప్పాను. ఇప్పుడు ఏ గ్రామానికి వెళ్లినా మాకు సహాయం అందింది, నిత్యావసరాలు అందించారని అధికారులు బాగా పని చేస్తున్నారని చెబుతున్నారని సీఎం వైయస్ జగన్ చెప్పారు.

# నేను చంద్రబాబు శిష్యుడిని కాదు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ సమాజం కోసం అహర్నిశలు పరితపించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ఆయన మరణ వార్త తెలిసినా అసెంబ్లీలో సీఎం కేసీఆర్ నివాళులు అర్పించలేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ అసెంబ్లీని చిల్లర మల్లర రాజకీయాలకు వేదికగా మార్చారని అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరపడంతో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్‌ను కేసీఆర్, కేటీఆర్ అభ్యంతరకరంగా దూషించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రీ కొడుకులు చర్చను రేవంత్ రెడ్డి చుట్టూనే తిప్పారని గుర్తుచేశారు. సభలో రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్‌ను దూషించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. టీడీపీలో నేను చంద్రబాబు నాయుడుకు శిష్యుడిని కాదు.. సహచరుడిని.. ఎమ్మెల్సీగా గెలిచాకే నేను టీడీపీలో చేరానని గుర్తుచేశారు. కానీ, టీడీపీలో కేసీఆర్ ప్రస్థానం చంద్రబాబు అనుచరుడిగా మొదలైందని తెలిపారు. నిలువ నీడ లేని కేసీఆర్‌కు టీడీపీనే ఆధారమైందని అన్నారు. తెలంగాణ పట్ల నా నిబద్ధత ఎప్పుడూ మారలేదని తెలిపారు. తెలంగాణ సమస్యలపై ప్రశ్నించడంలో ఎప్పుడైనా ముందే ఉన్నానని అన్నారు. కానీ, కేసీఆర్ చంద్రబాబుతో ఉన్నప్పుడు 610 జీవోపై తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. 1996లో 610జీవోను, జోనల్ విధానం

రద్దు చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన ద్రోహీ కేసీఆర్ అని విరుచుకుపడ్డారు. 1996లో మంత్రిగా కేసీఆర్ మాట్లాడిన మాటలు వినాలని కేటీఆర్‌కు సూచించారు. సోనియా గాంధీ వల్లనే తెలంగాణ సాకారమైందని 13 జూన్ 2014లో శాసనసభలో కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్‌ను, రేవంత్ రెడ్డిని దోషిగా ఎలా నిలబెడతారని ప్రశ్నించారు. ఎవరికి తలవంచకుండా తెలంగాణ కోసం మాట్లాడిన నిఖార్సైన తెలంగాణ బిడ్డను నేను అని చెప్పారు. కేసీఆర్ నిన్ను నమ్మి వచ్చిన వారిని మోసం చేసిన సంగతి మరిచిపోయావా? అని ప్రశ్నించారు. ఉద్యమాన్ని వ్యతిరేకించిన నాయకులను ఇవాళ కేసీర్ అక్కున చేర్చుకున్నారని గుర్తుచేశారు. సమైక్య రాష్ట్రానికి మద్దతు ఇచ్చిన జగన్‌కు ప్రగతి భవన్ పిలిచి భోజనం పెట్టింది కేసీఆర్ అని తెలిపారు.

# యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలి...

**టి డబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్ నియోజకవర్గ కార్యదర్శిగా షేక్ మహమ్మద్ అలీ నియామకం.**

**నియామక పత్రం అందజేసిన నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ రావు..**

**కోదాడ** :జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న టి డబ్ల్యూ జె హెచ్ 143 యూనియన్ సంఘం బలోపేతానికి సంఘంలోని ప్రతి సభ్యుడు కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. టి డబ్ల్యూ జె హెచ్ 143 యూనియన్ నియోజకవర్గ కార్యదర్శిగా షేక్ మహమ్మద్ ఆలీని నియమించారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ... జర్నలిస్టులకు ఏటువంటి ఇబ్బంది కలిగిన యూనియన్ పరిష్కారం చూపే దిశగా వారికి అండగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ యూనియన్ ఆదేశాలకు కట్టుబడి ఉండాలని, తద్వారానే సంఘం మరింత బలోపేతం అవుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యదర్శి మహమ్మద్ అలీ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించారని తప్పకుండా యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు సలహాలు సూచనలతో ముందుకు కొనసాగుతానని ఈ సందర్భంగా వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మహమ్మద్ ఆలీని పలువురు జర్నలిస్టులు అభినందించారు




ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్, ఎలక్ట్రాన్ మీడియా గౌరవ అధ్యక్షులు వెన్నెబోయిన పూర్ణచంద్రరావు, షేక్ నజీర్, తురక హరీష్, పాల్గొన్నారు.

# రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబు గుర్తింపు.. 13 వేల మంది ప్రజల తరలింపు

**జర్మనీలోని డస్సెల్ డార్ఫ్ నగరంలో టన్ను బరువున్న బాంబు గుర్తింపు**

**బాంబును నిర్వీర్యం చేసే ఆపరేషన్ చేపట్టిన పోలీసులు, బాంబ్ స్క్వాడ్**

**2021లో మ్యూనిక్ స్టేషన్ వద్ద పేలిన బాంబు**

జర్మనీలోని డస్సెల్ డార్ఫ్ నగరంలో రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబు కలకలం రేపింది. ఈ బాంబు ఒక టన్ను బరువు ఉంటుంది. సిటీలోని జూ సమీపంలో ఈ బాంబును గుర్తించారు. ఈ క్రమంలో బాంబు ఉన్న ప్రాంతానికి 500 మీటర్ల పరిధిలో ఉన్న ప్రజలందరినీ అధికారులు అక్కడి నుంచి హుటాహుటిన ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను మూసివేశారు. మరోవైపు ఈ బాంబును డిస్పోజ్ చేసే ఆపరేషన్ ను పోలీసులు, బాంబ్ స్క్వాడ్ చేపట్టారు. రెండో ప్రపంచ యుద్ధం జరిగిన 1940 – 1945 మధ్య కాలంలో బ్రిటీష్, యూఎస్ ఎయిర్ ఫోర్స్ లు యూరప్ పై 2.7 టన్నుల బాంబులను జారవిడిచాయి. వీటిలో సగం బాంబులను జర్మనీపై వేశారు. 1945 మేలో జర్మనీలోని నాజీ ప్రభుత్వం సరెండర్ అయ్యే సమయానికి ఆ దేశంలోని పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మొత్తం నాశనమయ్యాయి. డజన్ల కొద్దీ నగరాలు బూడిదగా మారాయి. హిట్లర్ 1945 ఏప్రిల్ 30న ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. మరోవైపు, 2021 డిసెంబర్ లో మ్యూనిక్ స్టేషన్ సమీపంలోని ఒక కన్స్ ట్రక్షన్ సైట్ వద్ద రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబు పేలింది. ఈ పేలుడులో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. 2017లో ఫ్రాంక్ ఫర్ట్ లో 1.4 టన్నుల బరువైన బాంబును కనుగొన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతం నుంచి 65 వేల మందిని అక్కడి నుంచి ఖాళీ చేయించారు.

# పీయూష్ గోయల్‌పై I.N.D.I.A. కూటమి సభా హక్కుల ఉల్లంఘన నోటీసు

**ప్రతిపక్షాలను ద్రోహులుగా పేర్కొన్నందుకు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన కూటమి**

**పీయూష్ గోయల్ క్షమాపణలు చెప్పాలని జైరామ్ రమేశ్ డిమాండ్**

**కాంగ్రెస్, సంకీర్ణ పార్టీలపై తీవ్రంగా మండిపడిన పీయూష్**

ప్రతిపక్షాలను దేశద్రోహులుగా అభివర్ణించినందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌పై ప్రతిపక్ష కూటమి %I.N.D.I.A%. నేతలు మంగళవారం రాజ్యసభలో సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. ఈ వ్యాఖ్యలకు గాను పీయూష్ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ డిమాండ్ చేస్తూ ట్వీట్ చేశారు. 'ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి రాజ్యసభలో %×.చీ.ఐ.×.్తూ%. కూటమి పార్టీల సభ్యులను దేశద్రోహులు అని సంబోధించినందుకు సభా నాయకుడు పీయూష్ గోయల్‌పై ప్రివిలేజ్ మోషన్‌ను ఇచ్చాం. ఆయన క్షమాపణ చెప్పాలి' అని జైరామ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

జైరామ్ రమేశ్ మరో ట్వీట్‌లో.. పరస్పర చర్చల తీర్మానం ఆధారంగా మణిపూర్‌పై తక్షణ చర్చకు మోదీ ప్రభుత్వం నిరంతరాయంగా నిరాకరిస్తున్నారని, ప్రతిపక్ష నాయకులపై పీయూష్ గోయల్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు.

అంతకుముందు పీయూష్ గోయల్ రాజ్యసభలో ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, సంకీర్ణ పార్టీలు చైనా మీడియాకు మద్దతిస్తున్నాయని, కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. ఇది తీవ్రమైన అంశం అన్నారు. ఈ అంశంపై సభలో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. అహంకారపూరిత సంకీర్ణ పార్టీలు ఒకదానికి మరొకటి సహాయం చేసుకుంటున్నాయని, దేశంపై దుష్ప్రచారానికి నిధులు సమకూరుస్తున్నాయన్నారు. కమ్యూనిస్ట్ పార్టీకి, చైనాకు రాహుల్ గాంధీకి ఏం సంబంధమో చెప్పాలన్నారు. వారు భారత్‌తో ఉన్నారా? చైనాతో ఉన్నారా? తెలుసుకోవాలన్నారు.



# ప్రత్యేక హోదా గురించి ఆలోచించండి.. సినిమా ఇండస్ట్రీపై పడతారేంటి?

- మొదటి పేజి తరువాయి

"మీ లాంటి వాళ్లు ప్రత్యేక హోదా గురించి, రోడ్ల నిర్మాణం గురించి, ప్రాజెక్టులు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల గురించి ఆలోచించాలి. పేద వారి కడుపు నింపే దిశగా ఆలోచించాలి. అలా చేస్తే అందరూ మీకు తలవంచి నమస్కరిస్తారు. అంతేకానీ పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా సినీ ఇండస్ట్రీపై పడతారేంటి?" అని మండిపడ్డారు. 2014 తర్వాతి నుంచి కేవలం సినిమాలకు మాత్రమే చిరంజీవి పరిమితమయ్యారు. రాజకీయాలకు పూర్తిగా దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఇటీవల 'బ్రో' సినిమా విషయంలో జరిగిన పలు ఘటనల నేపథ్యంలోనే చిరంజీవి ఇలా స్పందించినట్లుగా చర్చ జరుగుతోంది.

# 'ఇండియా' కూటమి నిన్నటి సెమీఫైనల్స్ లోనే ఓడిపోయింది

**హైదరాబాద్** :విపక్ష కూటమి ఇండియా పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. అవినీతి, అవకాశవాద రాజకీయాలు, కుటుంబ పాలన నుంచి దేశానికి విముక్తి లభించాలని పేర్కొన్నారు. నిన్న రాజ్యసభలో విపక్ష ఇండియా కూటమికి సెమీఫైనల్స్ ఎదురయ్యాయని వెల్లడించారు. కానీ ఇండియా కూటమి సెమీఫైనల్స్ లోనే ఓడిపోయిందని మోదీ ఎద్దేవా చేశారు. సామాజిక న్యాయంపై మాట్లాడే అర్హత విపక్షాలకు లేదని స్పష్టం చేశారు ఇండియా కూటమి వల్లే సామాజిక న్యాయానికి నష్టం వాటిల్లుతోందని అన్నారు.

# రాహుల్ గాంధీకి మళ్లీ అధికారిక నివాసం కేటాయింపు

**హైదరాబాద్ :** ఈ దొంగలందరికీ మోదీ అనే ఇంటి పేరే ఉంటోంది అంటూ వ్యాఖ్యలు చేసిన ఫలితంగా సూరత్ కోర్టు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంగతి తెలిసిందే. దాంతో ఆయన పార్లమెంటు సభ్యత్వంపై అనర్హత వేటు పడింది. ఇటీవల సూరత్ కోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో రాహుల్ గాంధీ మళ్లీ పార్లమెంటులో అడుగుపెట్టారు. ఆయన పార్లమెంటు సభ్యత్వం పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో, రాహుల్ కు మళ్లీ అధికారిక నివాసం కేటాయించారు. గతంలో పార్లమెంటు అనర్హత వేటు వేయడంతో, ఆయన ఢిల్లీలోని నెంబర్ 12, తుగ్లక్ లేన్ లోని తన అధికారిక బంగ్లాను ఖాళీ చేయాల్సి వచ్చింది. ఇప్పుడాయన పార్లమెంటు సభ్యత్వం తిరిగి పొందడంతో, కోల్పోయిన అధికారిక సౌకర్యాలన్నీ ఒక్కొక్కటిగా సమకూరుతున్నాయి. కాగా, అధికారిక నివాసం కేటాయింపుపై రాహుల్ ను మీడియా పలకరించగా, ఆయన ఆసక్తికరంగా స్పందించారు. యావత్ భారతదేశం నా ఇల్లు అని పేర్కొన్నారు.

# మీ గళం కోసం దేశం ఎదురుచూస్తోంది

**హైదరాబాద్** :గుజరాత్ న్యాయస్థానం విధించిన జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని పునరుద్ధరించడం తెలిసిందే. దీనిపై వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. తిరిగి పార్లమెంటు సభ్యత్వాన్ని పొందిన రాహుల్ గాంధీకి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు ట్వీట్ చేశారు. "కోట్లాది మంది ప్రజల్లో మళ్లీ ఆశలు చిగురింపజేసేందుకు మీ అచంచలమైన ధైర్యసాహసాలు కొనసాగిస్తారని ఆశిస్తున్నాను. న్యాయం తన పని తాను చేసుకుపోతూ, అనేక హృదయాలను సంతోషానికి గురిచేసేలా ఈ తీర్పు ఇచ్చింది. మీరు మరోసారి పార్లమెంటులో అడుగుపెట్టడం వల్ల దేశ ప్రజల సమస్యలపై సుదీర్ఘ పోరాటం ఖాయమని నేను కచ్చితంగా చెప్పగలను. ఈ నేపథ్యంలో నేను అందరు నాయకులకు విజ్ఞప్తి చేసేది ఒక్కటే. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాద పునరుద్ధరణకు చేతులు కలపండి. అణచివేతకు గురవుతున్న ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడేందుకు, పునరుజ్జీవింపజేసేందుకు జరిగే పోరాటంలో ఇది కీలక పరిణామం కావాలి. పార్లమెంటులో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి నా నైతిక మద్దతు తెలుపుతున్నాను" అని షర్మిల వివరించారు.

# మహారాష్ట్రలో మళ్లీ పెరుగుతున్న కొత్త రకం కరోనా కేసులు

- మొదటి పేజి తరువాయి

బీబీ.2.3 వేరియంట్ల మాదిరిగా దీని ప్రభావం లేదని వెల్లడించారు. అయినా కానీ రాష్ట్రంలో ఇటీవల ఈ కేసులు ఎక్కువగానే నమోదవుతున్నట్టు చెప్పారు.
రాష్ట్ర ఆరోగ్య శాఖ గణాంకాలను పరిశీలించినప్పుడు.. జులై చివరికి 70 కేసులుగా ఉంటే, ఆగస్ట్ 6 నాటికి 115కు పెరిగాయి. ఈ నెల 7వ తేదీ నాటికి 109 కేసులుగా ఉన్నాయి. నిజానికి ఈజీ.5.1 రకం కేసులు వేగంగా పెరుగుతుండడం పట్ల ఇటీవలే బ్రిటన్ ఆందోళన వ్యక్తం చేసింది. మహారాష్ట్రలో అత్యధికంగా ముంబైలో 43 కేసులు, పూణెలో 34 కేసులు, థానేలో 25 చొప్పున యాక్టివ్ కేసులు ఉన్నాయి.

# బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య

- మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత బబ్లూ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కు చెందిన విద్యార్థి జాదవ్ బబ్లూ గుర్తించారు.
సంబంధిత అధికారులు జాదవ్ బబ్లూ తల్లిదండ్రులకు సమాచారాన్ని ఇచ్చారు.
సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే ప్రభుత్వ ఉద్యోగంలేదు

- మొదటి పేజి తరువాయి

మహిళపై జరుగుతున్న నేరాలను అరికట్టాలని భావిస్తోంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహిళల భద్రతపై కఠినమైన సందేశం ఇచ్చారు.
మహిళలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారికి, ఆయా ఘటనలతో ప్రమేయం ఉన్నవారికి, లైంగిక దుష్ప్రవర్తన కలిగిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకూడదని నిర్ణయించినట్లు చెప్పారు.
ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్‌లో లైంగిక నేరస్థుల జాబితాను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉద్యోగానికి ఎంపిక చేసేముందు స్థానిక పోలీస్ స్టేషన్లు లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నడవడిక ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. రాజస్థాన్‌లో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో గెహ్లాట్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## నిత్య అన్నదానం సత్రాన్ని ప్రారంభించాలి

- జాయింట్ కమిషనర్ రామకృష్ణారావును కలిసిన
- అఖిల భారత హిందూ భక్త పరిరక్షణ మండలి



**శుభ తెలంగాణ :** పాలకుర్తి పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్య అన్నదాన సత్యాన్ని ప్రారంభించాలని అఖిలభారత హిందూ భక్త పరిరక్షణ మండలి దుంపల సంపత్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా సంపత్ పాలకుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ... చారిత్రక నేపథ్యం కలిగిన పాలకుర్తి సోమేశ్వర ఆలయంలో నిత్య అన్నదాన సత్రం ఆలయ ప్రాంగణంలో నిర్మించారని, భవనం పూర్తయినప్పటికీ దానిని ప్రారంభించలేదని ఆయన అన్నారు. వీర శైవ క్షేత్రంగా పాలకుర్తి ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు ఇక్కడికి తరలి వస్తారని గుర్తు చేశారు. నిత్య అన్నదాన సత్రం తక్షణ ఏర్పాటు అవసరమని, భక్తుల సౌకర్యార్థం కోసం వెంటనే నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. దేవాలయ టెండర్ పాత బకాయిలు ఏండ్ల తరబడి వాటిని వసూలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. దీనిపై కమిషనర్ రామకృష్ణారావు స్పందిస్తూ పై విషయాలపై చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారని ఆ సంఘం అధ్యక్షులు సంపత్ ప్రధాన కార్యదర్శి కామరాపు సునీల్ పాల్గొన్నారు.

## సంపన్నుల కోసమే అసైన్డ్ భూముల చట్ట సవరణ

- అనర్హుల చేతుల్లో ఉన్న భూములు అర్హులకు దక్కే వరకు ఉద్యమిద్దాం
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు



**శుభ తెలంగాణ :కనిగిరి ఆగస్ట్08:** పేదల జీవితాల్లో ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ప్రభుత్వాలు భూ పంపిణీ చేశాయని,అందులో అత్యధిక శాతం భూములు అన్యాక్రాంతమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్లో మంగళవారం అసైన్డ్ భూముల చట్ట సవరణ ఎవరికి ప్రయోజనం అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండే దున్నేవానికి భూమి దక్కాలని, వ్యవసాయ కూలీలకు, పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక సమరసిల ఉద్యమాలు సాగాయని తెలిపారు అటువంటి పోరాటాలు ఫలితంగా 1955 నుండి దేశవ్యాప్తంగా కోట్లాది ఎకరాల భూములు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 58 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అటువంటి భూములను అసైన్డ్ భూములను మనం పిలుస్తున్నామని తెలిపారు. పేదల చేతుల్లోకి భూమి వచ్చిన తర్వాత అత్యధిక ప్రాంతాల్లో ఆయా గ్రామాల్లో ఉన్న పెత్తందారులు, భూస్వాములు, రాజకీయ నాయకులు పేదలను ఆదిరించి బెదిరించి, అనా, కానీ కి అక్రమంగా ఆ భూములను గుంజుకున్నారని తెలిపారు. అటువంటి పరిస్థితుల్లో ఆ భూములు పేదల చేతుల్లో నుండి అనర్హుల చేతుల్లోకి పోకుండా మరో చట్టం కావాలని అనేక పోరాటాలు జరిగాయని తెలిపారు. అందులో భాగంగా పేదల పక్షపాతిగా ఉన్న ఆనాటి ఏపీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్సార్ శంకరన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిందే పి ఓ టి యాక్ట్ అని తెలిపారు. దాని ప్రకారం అసైన్డ్ భూములు అమ్మకం కొనుగోలు చట్ట రిత్యా నేరమని తెలిపారు. సెక్షన్ 6 ప్రకారం దానికి పాల్పడిన వారికి ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఈ చట్టం ఉన్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 25 లక్షల ఎకరాలు భూములు అన్యాకాంతమయ్యాయని తెలిపారు. కానీ నేటి రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించడం ద్వారా చేతుల్లో ఉన్న భూములు కూడా అక్రమార్కుల చేతుల్లోకి చేరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు...

మరోవైపు ప్రభుత్వం అసైన్డ్ భూములపై హక్కు కల్పిస్తామని, పేదలను సంపన్నులుగా మార్చుతామని చెబుతున్నదని అన్నారు... అన్యాక్రాంతం చేసిన అక్రమార్కులకు అసైన్డ్ భూములపై హక్కు కల్పిస్తారా.... అర్హులుగా ఉన్న పేదలకు భూములు పంచి హక్కు కల్పిస్తారా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండున్నర ఎకరాల మాగాని, లేదా 5 ఎకరాల ఎకరాల లోపు మెట్ట భూమి ఉన్న వారికి, లేదా భూమి లేని నిరుపేదలకు మాత్రమే భూములు పంచాలి అని ఉందని తెలిపారు. కానీ గ్రామాల్లో ఉన్న భూస్వాములు అసైన్డ్ భూములు అక్రమంగా కాజేస్తారని ఆ భూములు వారికి చెందటం అక్రమమని తక్షణమే ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకుని భూమిలేని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేయకపోతే పేదలను సమీకరించి తాము ఆ భూముల్లో జండాలు పాతి అర్హులకు దక్కే లా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి కే ఎం యు నాయకులు జిపి రామారావు ఎమ్మార్పీఎస్ నాయకులు గోప్పాతల రవికుమార్ బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు కోమటికుంట్ల వెంకయ్య రైతు సంఘం నాయకులు పిల్లి తిప్పారెడ్డి సిఐటియు నాయకులు పి మహేష్ గౌడ సంఘం అధ్యక్షులు దోసపాటి బ్రహ్మంగావుడు వృత్తిదారుల సంఘం నాయకులు రాయల మాలకొండయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖాదర్ వలీ, సీనియర్ జర్నలిస్ట్ రావినూతల కొండయ్య కెవిపిఎస్ నాయకులు కత్తి ఏబు తక్షణమే చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నాయకులు కందుల వెంకటసుబ్బారెడ్డి ఎల్ఐసి యూనియన్ నాయకులు చూడబోయిన చిన్న మాల కొండయ్య వ్యవసాయ కార్మిక సంఘం పిసిపల్లె మండలం నాయకులు బి జనార్ధన్ ఇస్సాకు హనుమంతునిపాడు మండలం నాయకులు రాములు ఏలియా కనిగిరి మండల నాయకులు బెంజి వెలిగండ్ల మండలం నాయకులు వెంకట కొండయ్య దశరథ వెంకటేశ్వర్లు వికలాంగుల సంఘం నాయకులు గూడూరు సురేష్ బహుజన న్యూస్ ప్రతినిధి జె పి రాజు చక్రి ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి సేవలో భారతావని (మాధురి)కి దక్కిన హారతి గౌరవం.



**శుభ తెలంగాణ కొంపల్లి ఆగష్టు-09).** ప్రపంచంలోనే ఒక గొప్ప పనిచేస్తే.ఒక్క గొప్ప మనుషులను కలిస్తే వచ్చే సంతోషమే వేరు.ఎన్నో కార్యక్రమాల్లో మోడీ.కెసిఆర్.సినీ ప్రముఖ హీరోలని వేదికల పై చూసి వారు మాట్లాడే మంచి మాటలకు వేదిక ముందు అక్కడో చివర్లో ఉన్న కూడా ఒక్క విజిల్ తో సంతోషపడుతాము కొంత మంది మంత్రం పక్కన నడుచుకుంటూ వెళ్తూ సెల్ఫీ కోసం ఆరాటం ఒక్క ఫోటోను సంపాదించి పెడుతుంది.కానీ ప్రపంచం లోనే ఉన్న మహానుభావులు.ఏకంగా ముందుకు వచ్చి బాగున్నావా అని అడిగి మన పుట్టిన.ఊరు.పేరు చెప్పి మన పేరు చెపుకునేంత అవకాశం దొరికితే దాని వెనకాల ఉన్న సంతోషాన్ని ఎవరికి చెప్పుకున్నా తీరదు.అలాంటి అవకాశం మేడ్చల్ జిల్లా కొంపల్లి మున్సిపాలిటీలో ఉన్న ఒక్క భారత వణికి దక్కింది.వివరాల్లోకి వెళ్తే అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని నగరంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు కొంపల్లి మున్సిపాలిటీ నుండి అభిమానులు మాధురి-శివాజీ రాజు పాల్గొన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్రపతి ముర్ముకి మంగళ ఆరతి ఇచ్చి స్వాగతం పలికే అదృష్టం మాధురికి దక్కడం వెనకాల ఆమె సంతోషం ఆకాశాన్ని తాకింది.ఇలాంటి రోజు తనకంటూ ఒక్కటుందని కలలో కూడా అనుకోలేదని ఒక్క భారత మాత బిడ్డకి.మహానుభావురాలికి ఆరతి ఇవ్వడం తన అదృష్టం అని సమితి పెద్దలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నటుగా ఓ ప్రకటలో తెలిపారు.

# రైతన్నను దగా చేస్తూ నకిలీ

**గడువు తీరిన**
**పురుగుల మందులు**
**విక్రయిస్తున్న కేటుగాళ్ళ అరెస్టు**

**శుభ తెలంగాణ :** దేశానికి అన్నంపెట్టే రైతన్నను దగా చేస్తూ నకిలీతో పాటు గడువు తీరిన పురుగుమందులను విక్రయిస్తున్న
మూడు ముఠాలోని 11 మంది సభ్యులతో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు విక్రయిస్తున్న మరో ఇద్దరిని ఫోర్స్ పోలీసులు గీసుగొండ, నర్సంపేట, ఐనవోలు పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు.
వీరి నుండి పోలీసులు 57 లక్షల విలువైన నకిలీ మరియు గడువు తీరిన పురుగుల మందులు, నిషేధిత గడ్డి మందు, నకిలీ పురుగు మందులు తయారీకి అవసరమైన రసయానాలు, ప్రింటింగ్ సామగ్రి, ఖాళీలు బాటిల్స్, రవాణాకు వినియోగించే ఒక కారు, స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 24 లక్షల రూపాయల విలువైన గడువు తీరిన పురుగు మందులు, 30 లక్షల రూపాయల విలువగల నకిలీ పురుగు మందులు, 3లక్షల 53వేల రూపాయల విలువగల ప్రభుత్వ నిషేదిత గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తు పోలీసులకు చిక్కినవారిలో**

1.సునఫత్ వీరన్న,దస్ప తండా, గీసుగొండ మండలం, వరంగల్ జిల్లా, 2. ఇస్లావత్ వెంకటేష్, నందిగామ, నల్లబెల్లి మండలం, వరంగల్ జిల్లా, 3. ఏల సదాశివ రెడ్డి, శ్రీనగర్ కాలనీ, కరీంనగర్ జిల్లా, 1, ఈజిగిరి రాజు, రామచంద్రపూర్, ములుగుజిల్లా, 5, ఎడ్ల ఏలంధర్ రెడ్డి, నర్సింహులపేట, మహబూబాబాద్ జిల్లా,

**నకిలీ పురుగు మందులు విక్రయిస్తు పోలీసులకు చిక్కినవారిలో**

1. హనుమాండ్ల భాస్కర్, ఉప్పరపల్లి, చెన్నారావుపేట, వరంగల్ జిల్లా, 2. మాడితరి శేఖర్ రెడ్డి, ఉప్పల్,హైదరాబాద్,3. భూక్యా మాత్రు రాథోడ్, మహేశ్వరం, నర్సంపేట, వరంగల్ జిల్లా, 4. శెలగ నారాయణ,కొత్తపేట, హైదరాబాద్, 5.ఏదుల విష్ణు వర్ధన్ రెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, 6. వెలమ స్వపన్ కుమార్,లోకేశ్వర
మండలం, నిర్మల్ జిల్లాకు చెందిన వారు కాగా, వరంగల్ జిల్లా, నందనం గ్రామం, ఐనవోలు మండలానికి చెందిన బుర్ర ఎల్లగౌడ్, బోయినపల్లి శ్రీవతి రావు ఇరువురు నిషేదిత గడ్డిమందు విక్రయిస్తుపోలీసులకు చిక్కారు.
ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ గత నెల 24వ తేదిన పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, గీసుగొండ మరియు వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కల్పి గీసుగొండ మండలం, మంగళ తండాలోని నిందితుడు ఇస్లావత్ వెంకటేశ్, సునవత్ వీరన్న నిర్వహిస్తున్న పురుగు మందుల విక్రయ షాపులో తనీఖీలు నిర్వహించగా అందులో గడువు తీరిన పురుగు మందులను అధికారులు గుర్తించడంతో, షాపు ఇద్దరు యజమానులను కేసు నమోదు చేసి విచారించగా వీరు ఇచ్చిన సమాచారం మేరకు కరీంనగర్ జిల్లాకు చెందిన యాలం సదాశివ రెడ్డి గత ఇరువై సంవత్సరాలుగా వివిధ పురుగల మందుల కంపెనీల్లో సెల్స్ ఆఫీసర్గా పనిచేసాడు. ఈ అనుభవంతో నిందితుడు సదాశివ రెడ్డి ప్రభుత్వ అనుమతులతో పురుగు మందులు విక్రయిస్తున్న డీలర్లు, దుకాణాల్లో గడువు తీరిన పురుగు మందులకు కంపెనీలకు తిరిగి పంపిస్తానని నమ్మబలికి తక్కువ ధరలకు పురుగు మందులను కొనుగోలు చేసి వాటిని తిరిగి కంపెనీలకు పంపకుండా, వాటిని తన నమ్మకస్తులైన మిగితా నిందితుల ద్వారా తెలంగాణలోని వరంగల్.. ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు నిందితుడు సదాశివ రెడ్డి గడువు తీరిన పురుగు మందులను ప్రస్తుతం అరెస్టు చేసిన మిగితా ఐదుగురు నిందితులకు సరఫరా చేసేవాడు. నిందితుడు సదాశివ రెడ్డి ఇంటి నుండి. పోలీసులు 24 లక్షల రూపాయల విలువగల గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు.

**నకిలీ పురుగు మందుల విక్రయాలు**

నర్సంపేట ప్రాంతంలో నకిలీ పురుగు మందుల విక్రయాలు జరుగుతున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో పోలీసులు వ్యవసాయ అధికారుల కల్సి మహేశ్వం గ్రామంలోని తండాలో నివాసం వుంటున్న నిందితుడు భుక్యా మాత్రు రాథోడ్ ఇంటిపై పోలీసులు దాడులు జరపగా, ఈ దాడిలో అధికారులకు విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు ఎలాంటి ముందస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా తన ఇంటిని పురుగుల మందులు తయారీ కేంద్రంగా మార్చివేయడంతో నర్సంపేట, పోలీసులు కేసు నమోదు చేసి విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందుల తయారీ భాగంగా పెద్ద, పెద్ద డమ్ముల్లో రసాయాలు, పౌడర్లు మిశ్రమాల ద్రావణాన్ని కలిపి వాటిని లీటర్, ఆర లీటర్ డబ్బాల్లో నింపి వాటిపై వివిధ కంపెనీల పేర్లతో ఏవరికి అనుమానం రాకుండా ఆకర్షణీయమైన లేబుళ్ళను అతికించి రైతులకు విక్రయించేవాడని, ఈ నకిలీ పురుగు మందులు తయారీ అవసరమయిన ముడి సరుకును హైదరాబాద్లో కోనుగోలు చేస్తున్నట్లుగా నిందితుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ఈ సమాచారంతో టాస్కోర్స్ పోలీసులు, వ్యవసాయ అధికారులు హైదరాబాద్లో ఎలాంటి అనుమతులు లేకుండా నకిలీ పురుగు మందులతో పాటు బయో ఉ తదకాలు తయారీ చేస్తున్న మల్టీకెమ్ ఆగ్రో ఇండస్ట్రీపై దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసారు వారి నుండి సూమారు 26లక్షల 50వ వేల రూపాయల విలువగల నకిలీ పురుగు మందులతో పాటు ఇతర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
మరో సంఘటనలో పోలీసులు చెన్నారావుపేట మండలం



ఉప్పరపల్లి గ్రామంలో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న మరో నిందితుడు హనుమాండ్ల భాస్కర్ అరెస్టు చేసి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్లోని కుంట్లూరు గ్రామం, అబ్దుల్లాపూరమెట్లో బయో ఉత్పాదాకాలు తయారీ ముసుగులో నకిలీ పురుగు మందుల విక్రయిస్తున్న శ్రీలక్ష్మీ బయోటెక్ కంపెనీపై వరంగల్ టాస్కోర్స్ పోలీసులు దాడులు జరిపి కంపెనీ యజమాని మాడితటి శేఖర్ రెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకోని మూడు లక్షల 50వేల విలువైన నకిలీ పురుగు మందులతో తయారీకి వినియోగించే సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వరంగల్ జిల్లా ఐనవోలు మండలం, నందనం గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గలైఫోసటే అనే గడ్డి మందును విక్రయిస్తున్నట్లుగా పోలీసులకు అందిన సమాచారం మేరకు పోలీసులు, వ్యవసాయ అధికారులు నందన గ్రామంలోని శ్రీ సోమేశ్వర ఎరువులు మరియు పురుగు మందుల విక్రయ దుకాణంపై దాడులు నిర్వహించి సుమారు మూడులక్షల 53వేల రూపాయల విలువైన నిషేధిత గలైఫోసటే గడ్డి మందును స్వాధీనం చేసుకోవడంతో పాటు షాపు నిర్వహకులైన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగింది.
రైతులను మోసం చేస్తు నకిలీ, గడువు తీరిన పురుగు మందుల విక్రయాలకు పాల్పడుతున్న కేటుగాళ్ళను. పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన టాస్కోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు మధుసూదన్, జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, అల్లం రాంబాబు, బాబూలాల్,పవన్ కుమార్, పెండ్యాల దేవేందర్, ఎస్.ఐలు నరసింహరావు, వంశీకృష్ణ, శరత్ కుమార్, లవన్ కుమార్, నిస్సార్పాషా, ఏఏఓ సల్మాన్పషా, టాస్కోర్స్ హెడాకానిస్టేబుళ్ళు అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్ళు, శ్రీనివాస్, ప్రభాకర్, దయాసాగర్, అబ్దుల్లా, రాజేష్, కిరణ్, భిక్షపతి, రాజు, శ్యాంసుందర్, సురేష్, మహబూబాషా, కరుణాకర్, శ్రీధర్, సతీష్, రమేష్, నరేష్, నవీన్ కుమార్, శ్రీనివాస్, గౌతం, శ్రావణ్ కుమార్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.
ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, నర్సంపేట ఏసీపీ తిరుమల్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యం:మంత్రి సురేష్



**శుభ తెలంగాణ యర్రగొండపాలెం ఇంఛార్జి ఆగస్ట్08:** ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణభివృద్ధిశాఖ మంత్రి ఆది ములపు సురేష్ అన్నారు. మంగళవారం త్రిపురాంతకం మండలంలోని ముడివేముల గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏ స్థాయిలో చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై ఎమ్మెల్యే ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,ఎంపీపీ,జెడ్పీ టి సి,మండల కన్వీనర్,సచివాలయం కన్వీనర్,గృహ సారథులు , సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

# చంద్రబాబు లోకేష్ ను దూషిస్తే సహించేది లేదు: మాజీమంత్రి ప్రత్తిపాటి

- అవినీతిపై మాట్లాడితే పిన్నెల్లికి ఉలికిపాటెందుకు: ప్రత్తిపాటి
- గురజాలలో లోకేష్ తో కలిసి పాదయాత్రలో నడిచిన ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ :(పల్నాడు జిల్లా) ఆగస్టు 9:**తెదేపా అధినేత చంద్రబాబు యువనేత లోకేష్ ను దుర్భాషలాడిన ఏ వెధవనైనా ఉపేక్షించేది లేదని ఇప్పటివరకూ తెదేపా కార్యకర్తలు సహనంతో ఉన్నారని ఇక సహనానికి పరీక్ష పెట్టాలనుకుంటే నాలుకలే కాదు మెడకాయలు కూడా తెగుతాయని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్తిపాటి హెచ్చరించారు చంద్రబాబు లోకేష్ పై ఇష్టం వచ్చినట్లుగా రెచ్చిపోయి మాట్లాడితే సహించేది లేదని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు వైకాపా అవినీతి పాలనకు ప్రజలు బుద్ధిచెప్పే రోజు దగ్గరలోనే ఉందని స్థాయి దిగజారి మాట్లాడుతున్న వైకాపా నేతలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని ప్రత్తిపాటి విమర్శించారు మంగళవారం గురజాల నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్రలో లోకేష్ తో కలిసి ప్రత్తిపాటి నడిచారు భోజన విరామ సమయంలో తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి మీడియా సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పిన్నెల్లి బ్రదర్స్ అవినీతిని నారా లోకేష్ ప్రశ్నించినందుకు రామకృష్ణారెడ్డి ఉక్రోషాన్ని తట్టుకోలేక ఇష్టానుసారం మాట్లాడారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ మనవడు అయిన లోకేష్ తో పిన్నెల్లి పోల్చుకోవడం విడ్డూరంగా ఉందని పిన్నెల్లిని ఎవరైనా గుర్తుపడతారా అని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు లోకేష్ చెప్పిన దాంట్లో ఏది వాస్తవం కాదో పిన్నెల్లి చెప్పాలని డిమాండ్ చేశారు అసభ్యంగా మాట్లాడి ప్రజల్లో హీరో కావాలనుకుంటే జీరో అవుతారని పిన్నెల్లిని ఉద్దేశించి ప్రత్తిపాటి హెచ్చరించారు ప్రజలు బట్టలిప్పి నడిరోడ్డుపై ఊరేగించే రోజులు దగ్గరలోనే ఉన్నాయనే సంగతి పిన్నెల్లి గుర్తుపెట్టుకోవాలని ప్రత్తిపాటి సూచించారు లోకేష్ ను మాచర్లలో పోటీ చేయాలనే స్థాయి పిన్నెల్లికి లేదన్నారు పిన్నెల్లి స్థాయికి లోకేష్ అవసరం లేదని డిపాజిట్లు కూడా రాకుండా తరిమి తరిమి కొట్టే స్థాయిలో జూలకంటి బ్రహ్మారెడ్డి ఉన్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు లోకేష్ తో పోల్చుకుంటున్నందుకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సిగ్గుపడాలన్నారు చంద్రబాబు లోకేష్ ను ఇష్టారీతిన మాట్లాడే కొడాలి నాని వల్లభనేని వంశీ అంబటి రాంబాబు సహా ఎవరినైనా ఉపేక్షించబోమని ప్రత్తిపాటి హెచ్చరించారు ఇప్పటివరకూ తెదేపా కార్యకర్తలు ఓర్పు సహనంతో ఉన్నారని ఇకనుంచి వైకాపా నాయకుల నాలుకలు తెగకోయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు పల్నాడులో ఏడుకు ఏడు నియోజకవర్గాల్లో వైకాపా కార్యకర్తలను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు వైకాపా నాయకులు నోరు పారేసుకుంటే నాలుకలు కోయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి అన్నారు పిన్నెల్లి అవినీతిపై చర్చకు జూలకంటి బ్రహ్మారెడ్డి సిద్ధంగా ఉన్నారని లోకేష్ మాట్లాడిన ఒక్కదాంట్లో కూడా అవాస్తవం లేదని మీడియా సమక్షంలో చర్చకు వచ్చేందుకు జూలకంటి బ్రహ్మారెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు గ్రానైట్ లారీల నుంచి డబ్బు తీసుకోవడం ఇసుకను తరలించడం ఇతర రాష్ట్రాల మద్యం తీసుకొచ్చి అమ్మడం నిజం కాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు అన్ని పత్రాలు ఉన్న గ్రానైట్ లారీలను ఎందుకు ఆపుతున్నారని చెక్ పోస్టులు పెట్టి దోచుకుంటున్నారని అక్రమ మట్టి తవ్వకాలతో వందల కోట్లు దోపిడీ చేశారని ప్రత్తిపాటి విమర్శించారు లోకేష్ విమర్శలపై చర్చించేందుకు బ్రహ్మారెడ్డి సిద్ధంగా ఉన్నారని పిన్నెల్లికి దమ్ముంటే వేదిక సమయం చెప్పాలని ప్రత్తిపాటి సవాల్ చేశారు వైకాపా నాయకులు ఒక్క మాటంటే పది అనేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు పిన్నెల్లి బ్రదర్స్ దోపిడీని తట్టుకోలేక నియోజకవర్గ ప్రజలు తిట్టుకుంటున్నారని అన్నారు జూలకంటి బ్రహ్మారెడ్డి కుటుంబ గౌరవం బలం ముందు పిన్నెల్లి ఎంతని ప్రత్తిపాటి ఆక్షేపించారు పిన్నెల్లి అరాచకాలు అక్రమ కేసులు అవినీతి దోపిడీ ఎన్నో గ్రామాల్లో ప్రజలు ఊళ్లు విడిచిపెట్టి వెళ్లే పరిస్థితి కల్పించారని మండిపడ్డారు పిన్నెల్లి బ్రదర్స్ కు ప్రజల ఉసురు తప్పకుండా తగులుతుందని డిపాజిట్లు కూడా దక్కకుండా ఓడించేందుకు మాచర్ల ప్రజలు ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు.

## చదువుతోనే ఉన్నత స్థాయి వెళ్ళగలరనే సిద్ధాంతాన్ని నమ్మే వ్యక్తి- మాజీ మంత్రి ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ :**చదువుకునే వారి పట్ల తన దయార్ద్ర హృదయాన్ని చాటుకున్న మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు పట్టణంలోని 28 వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడిమళ్ళ ఫిలోన్ మనవడు చదువు నిమిత్తం ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మద్దుమాల రవి, 29వ వార్డు ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కారుమంచి రవీంద్రనాథ్, వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి పునుగుబాటి యాకోబు, పట్టణ ఎస్సీ సెల్ కార్యదర్శి తాడిమళ్ళ మాణిక్యం పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్ కు అసిస్ట్ మరియు ఐటిసి సంస్థల సహకారం.



**శుభ తెలంగాణ :**యడ్లపాడు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం లోని ఎస్సీ కాలనీ నందు గల అంగన్వాడి స్కూల్ లోని పిల్లలకు అసిస్ట్ మరియు ఐటిసి సంస్థల సహకారంతో టాయిలెట్ బ్లాక్ మరియు హ్యాండ్ వాష్ లు కట్టించుట కొరకు మంగళవారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శాంతకుమారి, గ్రామ సర్పంచ్ ప్రభావతి, అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ లు కృష్ణ హరీష్, విష్ణు ప్రియ, డిప్యూటీ డైరెక్టర్ రామారావు, కోఆర్డినేటర్ లు శ్రీనివాస రావు, డేవిడ్, అంగన్వాడి సిబ్బంది మరియు మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైన్స్ నిర్మాణం కొరకు పరిశీలించిన: మున్సిపల్ చైర్మన్





**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట: పట్టణంలో 30వ వార్డు నందు మసీద్ బజార్ గడ్డం భాషా బజార్ నందు డ్రైన్స్ నిర్మాణం కొరకు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని 30వ వార్డు కౌన్సిలర్ ఖాజాబాను మున్సిపల్ డిఈ రమణ మున్సిపల్ ఏఈ సిహెచ్ శ్రీనివాస్ మరియు సచివాలయ సిబ్బంది పరిశీలించారు

## ఏపీ ప్రభుత్వంపై చిరంజీవి ఆగ్రహం..

**శుభ తెలంగాణ : (పల్నాడు జిల్లా )ఆగస్టు 9:**

- మీ ప్రతాపం సినీ పరిశ్రమపై కాదు.. ప్రత్యేక హెూదా, ప్రాజెక్టులపై చూపండి..
- ఏపీ ప్రభుత్వ తీరుపై మెగాస్టార్ చిరంజీవి ఆగ్రహం
- పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలాగా సినీ పరిశ్రమపై పడ్డారు: చిరంజీవి..
- ప్రత్యేక హెూదా, ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టండి: చిరంజీవి
- ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలు, ఉద్యోగ, ఉపాధిపై దృష్టి పెట్టండి: చిరంజీవి
- ఉద్యోగ, ఉపాధిపై దృష్టి పెట్టినప్పుడే ప్రజలు మెచ్చుకుంటారు: చిరంజీవి
- వాల్తేరు వీరయ్య 200 రోజుల ఈవెంట్‌లో



మెగాస్టార్ చిరంజీవి కీలక వ్యాఖ్యలు

## భీంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరో 10 కోట్లు మంజూరు

**మంజూరి చేసిన మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ,సహకరించిన ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి వేముల**



**శుభ తెలంగాణ :**బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి పరంపర కొనసాగుతుంది. ఇప్పటికే కోట్ల రూపాయల నిధులతో పట్టణాన్ని సకల సౌకర్యాలతో సుందరంగా తీర్చిదిద్దుతున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నుండి మరో 10 కోట్లు మంజూరు చేయించారు. భీంగల్ పట్టణ సర్వతోముఖాబివృద్దే తన ధ్యేయమని మంత్రి పలుమార్లు పునరుద్ఘాటించారు. భీంగల్ మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేసిన మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ,సహకరించిన ఎమ్మెల్సీ కవిత కి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## 64వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల సేవలు



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట) ఆగస్టు 9 :**చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నాం. 64వ రోజు రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 945 మందికి భోజనాలు సరఫరా చేశారు. అన్న క్యాంటీన్ల వద్ద తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. రెండు అన్న క్యాంటీన్ల వద్ద తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్ సింగ్ తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

## పత్రిక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు



**శుభ తెలంగాణ :**ఈరోజు చిలకలూరిపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆఫీసులో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్న%శీ% శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ వద్ద సర్పంచుల అధికారాలు నిర్వీర్యం చేస్తూ 14 15 ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులను పక్కదో పట్టిస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం పై రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గౌరవనీయులు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారి పిలుపుతో రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ గారి సూచన అందుకొని ధర్నా కార్యక్రమం భారతీయ జనతా పార్టీ %శీఎ%% నాయకులు కార్యకర్తలు మోడీ గారి అభిమానులు పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు పాల్గొని ధర్నాను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు రూరల్ మండలం మైనార్టీ అధ్యక్షులు పోతవరం సుభాని ఓబీసీ పట్టణ కార్యదర్శి జే రాయుడు పట్టణ ఉపాధ్యక్షులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు ఓబిసి నాయకులు ఆఫీసు కార్యదర్శి గుమ్మా బాలకృష్ణ ఓబిసి మోర్చ పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ దుర్గారావు మరియు ముఖ్యులు పాల్గొన్నారు

## విదేశీ చదువుల కోసం మంజూరైన చెక్కును అందజేత



**శుభ తెలంగాణ :** వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన గంగ మల్ల వినోద్ కుమార్ కి విదేశాల్లో పై చదువుల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జ్యోతిరావు పూలే ఓవర్సీస్ టీం ద్వారా పది లక్షల పదివేల రూపాయలు మంజూరు అవడంతో అటు చెక్కును భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా వినోద్ కుమార్ తండ్రి బాలయ్యకు అందజేయడం జరిగింది. చదువుల కోసం సహాయపడిన తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజ్య వర్ధన్ రెడ్డి, వలిగొండ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి కేర్చుపల్లి సర్పంచ్ మద్దెల మంజుల వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, పోలేపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## 12న ఫ్యాప్టో ధర్నా జయప్రదం చేయండి



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట) ఆగస్టు 9:**రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు ఈ నెల 12శనివారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే 12గంటల ధర్నా లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ప్యా ప్టో చైర్మన్ బెజ్జం సంపత్ బాబు కోరారు చిలకలూరిపేట పట్టణంలో నీ ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయం లో ఫ్యా ప్తో సమావేశం జరిగింది ఎస్టీ యూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ కే కోటేశ్వర రావు ఈ సమావేశం లో మాట్లాడుతూ సిపి యస్ రద్దు హామీ ఇవ్వని రాష్ట్రాల్లో సాధ్యమైనప్పుడు హామీ ఇచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని రద్దు చేయకపోవడమే అన్యాయమన్నారు.ఎస్టీ యూ ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీ వో నెంబర్ 117రద్దు చేయాలని పాఠశాలలో ఉపాధ్యాయుల కు బోధనేతర పనుల నుండి తప్పించాలని .పాఠశాలల విలీనం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విలీనాన్ని విరమించుకోవాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం జరిగే ధర్నా లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పై యాప్ ల భారాన్ని తగ్గించాలని యాప్ లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు యూ టి యఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బదిలీలు ప్రమోషన్ల పొందిన ఉపాధ్యాయులు జీతాలు ఇప్పించాలని పెండింగ్ లో ఉన్న డీ ఏ లు సరండర్ లీవులు ప్రావిడెంట్ ఫండ్ నిధి లోన్లు జమ చేయాలని డిమాండ్ చేశారు ఏ పి టి యఫ్ జిల్లా కార్యదర్శి వడ్లాని వీరయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ప్రభుత్వం ఉపాధ్యాయుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని లేనిచో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు పమ్మి వేంకట రెడ్డి కే తిరుపతి స్వామీ.ప్రసన్న కుమార్ మేకల కోటేశ్వర రావు జే కోటేశ్వర రావు తదితర సభ్యులు పాల్గొని ప్రసంగించారు.

# గృహ లక్ష్మి పథకం దరఖాస్తుకు రెండు రోజులే గడువు..?

- ఏజెన్సీ మండాలలో విధి విధానాలు తేల్చని ప్రభుత్వం
- అయోమయంలో బయ్యారం మండల జనం..!
- గృహలక్ష్మి పథకంలో అన్ని వర్గాల వారికి చోటు దక్కేనా..?



**శుభ తెలంగాణ** :..మండలంలో పేరుకు మహబూబాబాద్ జిల్లాలో , నియోజక వర్గం మాత్రం భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలోని ఇల్లందు లో .. పూర్తిగా ఏజెన్సీ మండలం కావడంతో ఏపథకం అమలు కావాలన్నా ప్రభుత్వ ఆదేశాలతో అమలు కావడం ఈ ప్రాంతంలో పరిపాటిగా మారింది , మండలంలో సుమారుగా 29 గ్రామ పంచాయితీలు, 18 రెవిన్యూ గ్రామాలు , మొత్తం జనాభా ఈ మద్య కాలంలో కొత్త ఓటర్లతో కలుపుకొని సుమారుగా 39 వేల జనాభా ఉన్నారు . పురుషులు 18 450 ఉండగా , మహిళలు 20550 ఉన్నారు . సామాజిక వర్గం నివేధిక ల ప్రకారం మండలంలో సుమారుగా బిసీలు , ఎస్ సి, మైనార్టిలు , ఓసీలు కలుపుకొని 60 శాతం నివసిస్తున్నారు. ఇక్కడ నివసించే వారికి గత పాలకలు ఏ నిబందనలు లేకుండా ప్రతి ఒక్కరికి ఇందిరా ఆవాస్ యోజన పథకం కింద ఇందిరమ్మ , రాజీవ్ గృహలు 2004 నుండి 2014 సంవత్సరం వరకు గ్రామానిక వందల సంఖ్యలో మంజూరి అయి నిర్మాణం చేసుకొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 9 సంవత్ర కాలంలో బాలజీపేట గ్రామంలో ఇండ్లు 25, మిర్యాల పెంటలో 25, రామచంద్రా పురం 25, కొత్త పేట 25, నిర్మాణం చేసి గిరిజనులకు మాత్రమే (ఎస్టీ వారికి) లబ్ది దారులకు అంద చేశారు.

ఈమద్య కాలంలో 2024 సంవత్సర ఎన్నికల నేపద్యంలో తెలంగాణ ప్రభుత్వం మంగళవారం గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 10 తేది వరకే అని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న ది . దీనిపై మండల అధికారులకు ఆదేశాలు అందలేదని తెలుస్తుంది. ఒకవేళ అదేశాలు వస్తే ఏజెన్సీ ఏరియాలో ఎవరెవరు అర్హులు , ఎవరు దరఖాస్తు చేసుకోవాలనేది తెలియక పోవడంతో, దరఖాస్తు చేసుకుంటే పూర్తి చేసిన ఫాం ఎవరికి ఇవ్వాలి అనేది మండలంలో చర్చానీయాంశంగా మారి , మండల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు . కొంత మంది ఇది ఎన్నికల స్టంట్ అని, గతంలో బిసి బంధు కూడా మూడు నాలుగు రోజుల సమయం ఇచ్చి దరఖాస్తు చేసుకుంటే బీసీ బంధు లక్ష రూపాయల రుణం ప్రభుత్వం ఇవ్వలేదని, ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇలా చేస్తున్నారని ఎవరు నమ్మ వద్దని జనం ఆరోపిస్తున్నారు. ఎవరు నలుగురు కలిసినా ప్రభుత్వ కొత్త స్కీంల పై న చర్చానీయాంశాంలుగా మారాయి .

**గట్ల లక్ష్మి : రామ చంద్రాపురం ఎమ్ పిటిసి కాంగ్రెస్ పార్టి**

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు అయినా.. మండలంలో ఎన్ని ఇచ్చినారు పట్టుమని వంద ఇండ్లు ఇవ్వలేదు. ఇచ్చినా అవి ఎస్టి వారికే అర్హులు గా పేర్కొన్నారు . గృహలక్ష్మి పథకంలో ప్రభుత్వం రెండు రోజులు గడువు పెడితే కులం,ఆదాయం ధృవ పత్రాలు అధికారులు ఎప్పుడు ఇస్తారు . గృహలక్ష్మి పథకంలో ప్రభుత్వం, ఏజెన్సీ , కులం,మతం,తేడా లేకుండా ప్రతి పేద వారికి గూడు లేని , నిరుపేదలకు పథకంలో అర్హులు గా గుర్తించాలి.

**దొడ్డి తిరుమలేష్ : వెంకట్రాపురం గ్రామం**

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత .. మండలంలో ఎన్ని ఇచ్చినారు పట్టుమని వంద ఇండ్లు ఇవ్వలేదు. గిరజనేతరులకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం లు అర్హులు గా గుర్తించలేదు .రెండు రోజులు గడువు పెడితే కులం,ఆదాయం ధృవ పత్రాలు అధికారులు ఎప్పుడు ఇస్తారు . దృవీకరన పత్రాలు అధికారులు జారీ చేయాలంటే కనీసం వారం నుండి పదిహేను రోజులు అవుతుంది. పూర్తి చేసిన దరఖాస్తులు ఏ అధికారికి ఇవ్వాలి, గృహలక్ష్మి పథకంలో ప్రభుత్వం, ఏజెన్సీ , కులం,మతం,తేడా లేకుండా ప్రతి పేద వారికి గూడు లేని వారికి పథకంలో అర్హులు గా గుర్తించాలి.

**మండల తహశీల్దార్ : భద్రకాళీ**

దీనిపై మండల తహశీల్దార్ ( సబ్ రిజిస్టార్) భద్రాకాళీని వివరణ కోరగా ప్రభుత్వం నుండి గృహలక్ష్మి పథకంలో ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జిఓ ఏమి లేదు . ఈనెల 10 చివరి తేది అనేది ఏమి లేదు . బయట ప్రచారం మాత్రము జరుగుతుందని తెలిసింది . ప్రజలు అపోహలు నమ్మవద్దు . మండలంలో అందరు దరకాస్తు చేసుకోవచ్చు . దరకాస్తు చేసుకున్న తరువాత అధికారులు ఏమైనా మార్పులు చేస్తారో లేదో వేచి చూడాలిఅని తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ గృహలక్ష్మి పథకం పై అపోహలు పై ప్రతిస్తంభన ఉన్నదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

## బయ్యారం మండలంఇర్సులాపురం గ్రామం లో విశాదం:

**బావమరిది మృతదేహాన్ని తరలిస్తూ రోడ్డు ప్రమాదంలో బావ మృతి**




**శుభ తెలంగాణ** : ..ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి చావును కూడా బావ బామరిది కలిసి పంచుకున్నారు . చిన్నప్పటినుండి ఒకరంటే ఒకరికి అమితమైన ప్రేమ , విధి వక్రీకరించింది.బావ మరిది ఆనారోగ్యంతో మృతి చెందాడని తెలుసుకొని , బావ మృతుడి శవాన్ని స్వంత గ్రామం నకు సోమవారం తెల్లవారు జామున అంబులెన్స్ లో తీసుకు వస్తుండగా అంబులెన్స్ డ్రైవర్ అజాగ్రత్త నిద్ర మత్తు లో ఉండటంతో వాహనం మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలో ప్రధాన రహదారిపై ప్రమాదానికి గురి కావడంతో మృతుడి వాహనంలో ముందు బాగంలో ఉన్న బావ తీవ్ర గాయాలతో మృతి చెందాడని , మరో ఇద్దరికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చేర్చినట్లు గ్రామస్తులు తెలిపారు . వారు తెలిపిన వివరాల ప్రకారం గజ్జి సంపత్ ( 30) కు గత వారం రోజుల క్రితం కామెర్ల వ్యాధితో భాదపడుతూ ఉండటంతో బందువులు మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ ఆసుపత్రికి తరలించారు , చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు . ఈ విషయం తెలుసుకున్న మృతుని బావ ముద్ద సారయ్య ( 40) సంఘటన స్తలానికి చేరుకొని బావమరిది పార్థివ దేహం ను అంబులెన్స్ లో

స్వ గ్రామం ఇర్సులాపురం తీసుకువస్తుండగా మార్గ మద్యలో మరిపెడ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు . దీనితో ఆ గ్రామంలో ఇద్దరిని ఒకే సమయానికి అంత్యక్రియలు నిర్వహణతో , వారి బందువు లు, చుట్టు పక్కల వారి రోదనలతో మిన్నంటాయి . ఈ సంఘటనలు పగ వారికి కూడా రావద్దని , బావమరిది శవం కోసం వెళ్లి బావ ప్రాణాలు పోగొట్టు కోవడంతో, రెండు రోజుల వ్యవధిలో రెండు కుటుంబాలు పెద్ద దిక్కును కొల్పోయారు . మృతుడు ముద్ద సారయ్య భద్రాద్రి కొత్త గూడెం జిల్లా సార పాక లో బిపిఎల్ లో కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం , బార్య , ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లు తెలిపారు . మృతుడు గజ్జి సంపత్ కు అన్న గజ్జి అప్పయ్య కొడుకు తల కొరవి పెట్టగా, మృతుడు ముద్ద సారయ్య కు పెద్ద కూతురు తల కొరవి పెట్టగా ఆగ్రామంలో ప్రజలు వారి అంత్య క్రియలకు హజరై కడసారి వీడ్కోలు తెలిపారు .

# కల్లుగీత కార్మిక సమస్యలు పరిష్కరించాలి



**వలిగొండ ఆగస్టు 08 శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కష్టజీవుల కోసం,కల్లుగీత కార్మికుల హక్కుల కోసం,సమ సమాజ స్థాపన కోసం పనిచేసి అమరులైన అమరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు నేటితరం యువకులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయ రాములు అన్నారు, మండల కేంద్రంలో కేజీ కేఎస్ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో అమరుల యాధిలో సభ రాష్ట్ర కమిటీ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి గాజుల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించి బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన జయ రాములు మాట్లాడుతూ అనేకమంది,నాయకులు కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిపిన పోరాటల ఫలితంగానే ప్రభుత్వాలు కొన్ని హక్కులు కల్పించాయని అన్నారు.నేడు గీత కార్మికులు అనుభవిస్తున్న వృద్ధాప్య పెన్షన్, ఎక్సిగ్రేషియా,పన్ను రద్దు తదితర హక్కులు వారి పోరాట ఫలితమే అన్నారు,కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం, భైరు మల్లయ్య,లాంటి అనేకమంది హక్కుల కోసం పోరాడిన వారే అన్నారు,300 సంవత్సరాల క్రితం బడుగులకు రాజ్యాధికారం రావాలని కోరుతూ సుబ్బండ వర్గాల బహుజన వర్గాలను ప్రజలను సమీకరించి గోల్కొండ కోటను జయించి పరిపాలించిన రాజు కల్లుగీత కుటుంబంలో,పుట్టిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లు గీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పని చేయాలన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ

అగష్టు 2 బొల్లగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుండి ఆగస్టు18 న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు జరిగే ఈ అమరుల యాది యాత్రలో అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామని, కల్లుగీత వృత్తిలో ఉపాధి,ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తామని, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్మ భిక్షం, యస్ ఆర్ దాట్ల,తొట్ల మల్సూర్,దేశిని చిన్న మల్లయ్య,పెరుమాండ్ల జగన్నాదం,బొల్లగాని పుల్లయ్య,వర్దేళ్ళి బుచ్చి రాములు,బైరు మల్లయ్య,గండు ఐలయ్య,చలమల్ల వీరస్వామి,మంద రాములు తదితర సంఘ నాయకులను స్మరించుకుంటు ఈ యాత్రలు సాగుతాయి అని అన్నారు. సామాజిక సేవకులు, సంఘ సంస్కర్తలు పూలే,సావిత్రి బాయి పూలే,నారాయణ గురు,పేరియార్ రామస్వామి,సాహు మహరాజ్,అంబేద్కర్ లాంటి మహానుబావుల జీవిత విశేషాలను నేటి తరానికి,తెలియజేస్తామన్నారు,నాడు రాక్షసుల నుండి తాటి వనాన్ని రక్షించిన కంఠ మహేశ్వరుడు నేడు కల్లుగీసే కత్తిని వదిలి ఖడ్గం చేతబట్టి గోల్కొండ కోటను జయించి పరిపాలన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికులను రాజకీయ పార్టీలకతీంతగా ఐక్యం చేసి హక్కుల కొరకు పోరాడుతామన్నారు.

ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి గాజుల ఆంజనేయులు మండల సంఘం గౌరవ అధ్యక్షులు రేకల లక్ష్మీనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు పల్సం స్వామి,పట్టణ సొసైటీ అధ్యక్షులు కొండూరు అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్,మండల కమిటీ సభ్యులు బందరపు ధనంజయ,మద్దెల మారయ్య,గాజుల వెంకన్న,మల్లేశం,పబ్బు స్వామి,భత్తుల నరసింహ,భత్తుల వెంకటేశం,నారాగోని శంకర్,తండ వెంకటేష్.నారగోని పబ్బుఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతినీ కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేజైపాల్ యాదవ్



**శుభ తెలంగాణ** :ఈరోజు బ్రాహ్మణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కోరుకోరు అంజమ్మ గారి ఆధ్వర్యంలో

వార్డు మెంబరు

1: పులి కంటి కొమ్ములయ్యకు 5000, రూపాయలు ఆర్థిక సహాయం

2 రణం పల్లి అచ్చయ్యకు 5000 హార్దికం చేసి వారికి శ్రద్ధాంజలి తెలియజేసి

3 మాజీ సీనియర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రమణ %శీ%పల్లి లాలయ్య గారిని వీరి పరామర్శించిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి కంటి లక్ష్మయ్య వార్డు మెంబర్లు కోరుకోరు జ్యోతి లక్ష్మీనారాయణ కోరుకోరు తిరుపతయ్య ఉపాధ్యక్షులు పగిడి పాల మహేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షులు నల్లవెల్లి లక్ష్మణ్ బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ కట్ట మహేష్ రణంపల్లి శ్రీను మాడుగుల మండల పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి లాలయ్య గౌడ్ మరియు వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులకు రాగిజావ పంపిణి




**శుభ తెలంగాణ :** బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్థులందరికీ రాగి జావా పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా వంట కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మానేటి నాగభూషణం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డ్ సభ్యులు స్వామి,శరత్, ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సిఎం



**శుభ తెలంగాణ** :ఉమ్మడి పుల్కల్ మండల కొర్పోల్ గ్రామానికి చెందిన చౌటకూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ తల్లి ఈరోజు ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ కొర్పోల్ గ్రామానికి వచ్చి భౌతిక కాయానికి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి బరోసా నిచ్చారు. ఆయన వెంట చౌటకూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్,అందోల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, పుల్కల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్,వివిధ మండలాల అధ్యక్షులు ప్రవీణ్, సంగమేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య కాలేజీ ఆవరణలో చెట్ల కొమ్మలు వెంటనే తొలగించాలి...

**కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..**

**శుభ తెలంగాణ** :ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలోని ప్రభుత్వ చైతన్య జూనియర్ కళాశాలలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించారు. కాలేజ్ ఆవరణలో మొక్కలు, చెట్లు పెరిగి ఇబ్బందికరంగా ఉంది, విద్యార్థులకు ఆటస్థలం బాగు చేయించాలని కాలేజ్ వారు కోరడంతో వెంటనే స్పందించిన కార్పోరేటర్ సంబంధిత సిబ్బందితో మాట్లాడి చెట్ల కొమ్మలను తొలగించి ఆట స్థలాన్ని శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రధానోపాధ్యాయురాలు అశోక కుమారి, వైస్ ప్రిన్సిపాల్




వెంకటరమణ, రఘువీర్, సూర్యనారాయణ మూర్తి, సుబ్బారెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టి లో ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ** :టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కంగ్టి మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌక్ వద్ద వైభవంగా పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ నాగనాథ్ మాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపేందేకు భారీ బైక్ ర్యాలీతో నారాయణఖేడ్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మారుతి రెడ్డి , నగనాథ్ సర్, చంద్రారెడ్డి , కుపెందర్ రెడ్డి , ముగులప్ప , మైపతి,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కిషోర్ రాక



**శుభ తెలంగాణ** :సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంనికి నేడు తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ పర్యటించు వివరాలు మద్దిరాల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి అనంతరం మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లని శ్రీనివాసరావు మాతృమూర్తి సరస్వతి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ ఒక్క ప్రకటనలో తెలిపారు.

# హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ శంకుస్థాపన...

**ఆబ్కారీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..**



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రి శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మపర్సన్ అనితహరనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వాలు ఆదాయం వచ్చే శాఖలను అభివృద్ధి చేసే ప్రయత్నం చేయలేదు. డొక్కు బండ్లతో కాలం చెలించిన వాహనాలను నడిపిస్తూ అప్పటి ప్రభుత్వాలు ఎక్సైజ్ శాఖను పట్టించుకున్న పాపాన పోలేదు. ఒరిస్సా నుండి తెలంగాణ కు సరఫరా చేసే నకిలీ అక్రమ మద్యం ముఠాను పట్టుకొని పిడి యాక్ట్ పెట్టారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎకరాకు 100 కోట్లకు దాటిపోవడం వెనుక రాష్ట్ర అభివృద్ధి కనపడుతుంది. ఇక్కడ 1 ఎకరం అమ్ముతే ఆంధ్రలో 100 ఎకరాలు వస్తుంది. అన్ని కుల వృత్తులను కాపాడుకుంటు అన్ని రంగాలను అభివృద్ధి చేసుకోవడం కొరకు అనుక్షణం ఆలోచన చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తులను గౌరవిస్తూ ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రపంచంలో తెలంగాణ కు ప్రత్యేక స్థానంను కల్పించడం కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారు. ఆనాడు తెలంగాణలో ఎందుకు పుట్టినం అని బాధపడుతుండే, కానీ ఈనాడు మనం తెలంగాణలో పుట్టినందుకు అదృష్టంగా భావించాలన్నారు. అధికారులు మంచిగా పనిచేయండి. అక్రమంగా మద్యం రవాణా, అమ్మే వారిపై దృష్టిపెట్టాలన్నారు. మంచిగా పనిచేసిన అధికారులకు ప్రమోషన్ లు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిసి డేవిడ్ రవికాంత్, ఏసీ చంద్రయ్య, డిపి%ఌ%ఈవో సరూర్నగర్ టి. రవీందర్రావు ఏపీ%ఌ%ఈఎస్ సరూర్నగర్ టి. హనుమంతరావు, హయత్ నగర్ ఎస్.హెచ్.ఓ టి లక్ష్మణ్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్లు జి. హనుమంతు, జి. సరళ, వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చిన్నగొని శ్రీధర్ గౌడ్, హయత్ నగర్, సాహెబ్ నగర్ గౌడ సంఘ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మజీద్పూర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం..



**శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్టు మండలం మజీద్ పూర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశానుసారం పాటిస్తూ ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండాను ఆవిష్కరించి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు పేద కుటుంబాలకు

**బియ్యం పంపిణీ చేసిన జడ్పీటిసి & జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్**



**శుభ తెలంగాణ :** వేరు వేరు కారణాలతో ఇటీవల చనిపోయిన మూడు నిరుపేద కుటుంబాలకు తన స్వంత ఖర్చులతో ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యాన్ని జెడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్ అంద చేశారు.

వివరాలు
1.తొర్రూరు మున్సిపాలిటీ
కి చెందిన మంగలపెల్లి ఇరుగు రవి కుటుంబానికి 50 కేజీలు.
2. తొర్రూరు లో అటో డ్రైవర్ బానోత్ కిషన్ 50 కేజీలు.
3.వెలికట్ట బందు సంధ్య కు 50 కేజీలు.

ఈ కార్యక్రమంలో బందు రవి, బందు నారాయణ, బందు వెంకన్న, ఆటో మల్లేష్, మ%శీ%గలపెల్లి పల్ల వెంకన్న, %దీ=ూ% రాయిశెట్టి వెంకన్న, %ూూ% భాస్కర్ , స్వామి, రాయి శెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలను వెంటనే విడుదల చేయాలి..

**కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్..**

**శుభ తెలంగాణ :**సాగర్ జలాలను వెంటనే విడుదల చేసి ఈ ఖరీఫ్ పంటకు సరిపడా సాగునీరు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక పంటలు సాగుచేసిన రైతులు అనేకమంది అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పంట పొలాలు నీరు లేక నెర్రెలు బారి ఎండాకాలన్నీ తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 510 అడుగులు ఉన్నప్పుడే సాగునీటిని విడుదల చేశారని, ప్రస్తుతం 515 పైగా నీటిమట్టం ఉన్నప్పటికీ నీరు విడుదలలో ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. రైతులు ఇప్పటికే పంట పొలాలు సాగు చేసుకున్నారని, నీరు లేకపోతే భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే వీటిని గుర్తించి సాగునీరును విడుదల చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవేందర్ నాయక్ ప్రతిపాదించిన బిఆర్ఎస్ నాయకులు



**శుభ తెలంగాణ :**చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామంలో ఈరోజు వంకుడవాత్ బాలునాయక్, భరత్ గార్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ, బంజార సేవా సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల నుంచి క్రియాశీల రాజకీయాల్లో పనిచేసే ముఖ్య నాయకులు హాజరై పలు రాజకీయ విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్ర సాధనలో తన,దన,మాన ప్రాణాలను పణం పెట్టి పనిచేసిన నాయకులు ప్రస్తుతం అగౌరవానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి సారధ్యంలో రూపొందిన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినప్పటికి ప్రజల్లోకి తీసుకుపోవడంలో కొంతమంది పార్టీ పెద్దల ఒంటెద్దు పోకడలతో విఫలం చెందామని బాధను వ్యక్తంచేశారు. అను నిత్యం ప్రజల మధ్య సత్సంబంధాలు పాటించే కార్యకర్తలను అవమానాలకు గురిచేసి ఉద్దేశ్యపూర్వకంగా వాళ్ళ ఎదుగుదలను కొంత మంది పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు వ్యక్తం చేస్తున్న ఆ నాయకుల తీరులో మార్పు రాకపోవడంతో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మార్చాలని పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా వారు సూచించారు.. ఈ కార్యక్రమంలో దేవరకొండ యంపీపి జాని యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, నియోజకవర్గ బంజార సేవా సంఘం అధ్యక్షులు లక్ష్మణ నాయక్, బంజార సేవా సంఘం జిల్లా కార్యదర్శి బిక్కు నాయక్, ఉమ్మడి చందంపేట మాజీ యంపీపి సుక్కు నాయక్, తెల్దేవరపల్లి సర్పంచ్ పాప నాయక్, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, మాజీ యంపీటిసి మహా లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బిక్కు నాయక్, మురుపునుంతల సర్పంచ్ వీరారెడ్డి, పోలేపల్లి యువజన నాయకులు నాగిళ్ళ మహేష్, పోగిళ్ళ సర్పంచ్ జర్పుల రవి, పాత కంబాలపల్లి మాజీ సర్పంచ్ జర్పుల రవి, తిరుపతయ్య, భగత్, లాల్ సింగ్, పాపయ్య, శ్రీధర్, బోయపల్లి శివ, కొండల్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల పదో తారీకు లోగా గృహలక్ష్మి కి సంబంధించిన లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయంలో అప్లై చేసుకోవాలి......,

**మున్సిపల్ కమిషనర్ పి. సరస్వతి**




**శుభ తెలంగాణ :**ఈనెల 10వ తేదీలోగా గృహలక్ష్మికి సంబంధించిన లబ్ధిదారులు అప్లై చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో గృహలక్ష్మికి సంబంధించిన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం పథకం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకునే వారికి సంబంధించిన దరఖాస్తుల కోసం ప్రభుత్వం డెడ్లైన్ విధించింది అర్హులైన వారు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు అర్హులైన వారు అప్లికేషన్ ఫారం తో పాటు ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఆధార్ ఆహార భద్రత కార్డులు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు. రెండు పాస్ ఫోటోలు జత చేయాల్సి ఉంటుందన్నారు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో వా ర్డ్ ఆఫీసర్లు రాంబాయి. వెంకన్న. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి.

**● గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్.**

**శుభ తెలంగాణ :**ఆగస్టు 13న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహానీయుడని కొనియాడారు. మామూలు గౌడ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ తాడి ఎక్కి కల్లుగీస్తే కల్లు అమ్ముతే ఏం వస్తుందని కొడితే గోల్కొండ కోటనే కొట్టాలని పాపన్న గౌడ్ 12 వేల సైన్యంతో గోల్కొండ కోటను జయించిన మహావీరుడని, ఆశయ సాధనకు గౌడులందరు కృషిచేయాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మల వెంకన్న గౌడ్, గోపా మండల అధ్యక్షులు రాయపల్లి యాకయ్య గౌడ్, కౌండిన్య సహకార పర్పస్ సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి కుమార్ స్వామి గౌడ్, గోపా జిల్లా ఉపాధ్యక్షులు పి. రమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చీకటి అశోక్, రావుల యాదగిరి గౌడ్, గౌడ సంఘాల సలహాదారులు ఉమ్మగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# అరూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఎన్నిక....




**వలిగొండ ఆగస్టు 8 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిని జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి ఆధ్వర్యంలో,ఎన్నుకోవడం జరిగింది,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా,రాష్ట్ర నాయకులు పంజాల,రామాంజనేయులుగౌడ్,పిసిసి ప్రధాన,కార్యదర్శి,భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కసుబ శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, యుగంధర్ రెడ్డి,శ్యామ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెలిమినెటి సురేష్,మాజీ ఎంపీటీసీ బడుగు,సత్యనారాయణ, ఎంపీటీసీలు వెంకట్ రెడ్డి,సామరాంరెడ్డి, సత్యనారాయణ, అరూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బుర్ర నర్సయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులుగా వేముల ఎట్టయ్య,ప్రధాన కార్యదర్శి కోడితల కర్ణాకర్, ఉపాధ్యక్షులుగా మహిపాల్ రెడ్డి,మల్లేష్ యాదవ్,కనకాచారి, కోశాధికారిగా చిన్న నరసింహారెడ్డి, జైంట్ సెక్రటరీగా పరమేష్, లింగయ్య,మచ్చి,వీరికి నియామక పత్రాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాలు,పబ్బు శీను, పూల గండ్ల స్వామి బొల్లుల రాజు, శ్రీను,కిష్టయ్య,బాలరాజు,పోలేపాక నరసింహ, శేఖర్,మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ప్రమాదాలకు నిలయంగా రహదారులు



**శుభ తెలంగాణ :**వలిగొండ మండలంలోని మూసి కాల్వ పై ఉన్న బ్రిడ్జి పై గుంతలు పడ్డ రోడ్డును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నుండి నల్లగొండ జిల్లాకు వెళ్ళాలంటే ఈ రోడ్డు ద్వారానే ప్రయాణికులు వెళ్తారని, మూసి కాల్వ పై ఉన్న రోడ్డు వంతెనపై అనేక గుంతలు ఏర్పడటంతో వాహన దారులు అనేక ఇబ్బందులు పడుతూ రోడ్డు ప్రమాదాలను గురై చనిపోతున్నారని, బ్రిడ్జి కి ఇరువైపులా ఉన్న రహదారికి అనేక మూల మలుపులు ఉంటడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నాణ్యమైన రోడ్డు లేకపోవడంతో అనేక గుంతలు ఏర్పడుతూ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, మూలమలుపులు ఉన్న దగ్గర ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. గుంతల రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం సమంజసం కాదని, వెంటనే నాశనమైన రోడ్లను బాగు చేయించి ముమ్మందు ప్రమాదాలు జరగకుండా చెయ్యాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బచ్చు శ్రీను, పోలు నాగయ్య, అశోక్ రెడ్డి, దంతురి అరుణ్, మైసోళ్ళ హరీష్, కుంభం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నం చేసిన ప్రేమికుల జంట.



**శుభ తెలంగాణ :**ప్రేమికుడు సోషల్ మీడియాలో వచ్చిన ఫోటోలు చూసి మనస్థాపనకు గురై కసనబోయిన.కార్తీక్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ విషయం తెలుసుకున్న ప్రేమికురాలు హెచ్ ప్రభావతి మంగళవారం నాడు ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రభావతి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కసనబోయిన కార్తీక్ తల్లిదండ్రులు ప్రభావతిని పెళ్లి చేసుకోవద్దని ఆమె ను చేసుకుంటే మేము కూడా చనిపోతాం అని చెప్పి కసర బోయిన కార్తీక్ ను ఆయన తల్లిదండ్రులు బెదిరించడంతో పెళ్లికి నిరాకరించాడని ఆ విషయం తెలుసుకొని భరించలేక హెచ్ ప్రభావతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని,ప్రభావతి రాసిన సూసైడ్ నోట్లో గూడూరు మండల కేంద్రంలోని శివాలయం వీధి అబ్బాయి కసనబోయిన కార్తీక్ ఎస్సీ కాలనీ చెందిన హెచ్ ప్రభావతి అమ్మాయి అను మేము గత ఏడు సంవత్సరాలు నుండి ప్రేమించుకుంటున్నామని వారం రోజుల క్రితం పెళ్లి చేసుకోమని ప్రభావతి కార్తీక్ ని అడిగితే పెళ్లికి నిరాకరించాడని కార్తీక్ తల్లి తల్లిదండ్రుల మాటలు విని నన్ను పెళ్లి చేసుకోను అని చెప్తున్నాడని సూసైడ్ నోట్ రాయడం జరిగిందని హెచ్ ప్రభావతి తెలిపారు. నేను చనిపోతా కానీ కార్తీక్ ను వదిలిపెట్టి ఉండను అని హెచ్చు.ప్రభావతి సూసైడ్ నోట్ రాసి ఉంచారని ఆమె తెలిపారు. గూడూరు పోలీస్ స్టేషన్ లో ప్రభావతి తల్లి ఉప్పమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై రానా ప్రతాప్ తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandrShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com